ను నూజవీడులో గొప్ప యుద్ధము జరిగెను. ఇంగ్లీషువారిలో ముఖ్యుని ఉద్యోగస్థులను ఎదుర్కొనుటకు సిపాయిలను యుద్ధమునకు పోవు కై- కొనక ఇంగ్లీషువారు కోటను పట్టుకొనగా ప్రభువు నూజవీడును తో తప్పించుకొని పోయెను. అప్పుడు కంపెనీవారు నారయప్పా రావుగారిని రాజ్యమునుండి తొలగించిరి మరియు అతని కుమారు లగు వేంకటనరసింహ అప్పారావుగారిని జమీందారునిగా నంగీక రించిరి మరియు ప్రకటించిరి. కాని యీ నారయప్పారావుగారు ధర్మాత్రియడవులనుండి బాహాటముగా . దేశమునందలి పల్లె గ్రామములు దగులబెట్టి సొమ్ము దోచుకొని బిరుదులబడినవారిని జంపి దేశము కల్లోలము చేయుచుండెను. ఈ బాధ పడలేనపుడే మరల గవర్నమెంటువారు అప్పారావుగారిని తమ కుమారునితో కూడ నూజవీడులో నివసించుటకు 1786వ సంవత్సరమున సమ్మతించిరి. కాని కుమారుడు మరల విరోధము గానిపోవుటచే తండ్రిగారు పూర్వాధికా రము అధికారము చేయుటకు కారణమొందించినందున బందరులోని కంపెనీ ప్రధానోద్యోగి నారయప్పారావుగారిని బందరున కొక మిత్రవిద్యా రప్పించి వారి పరివారము భూముల కెక్కువ పెన్షను వారిని ఉట్టు కొనిరి. కాని నేరములు తప్పించుకొని దప్పి నూజవీడు చేరి కుమారుని రాజ్యపరిపాలనమునకు ప్రతిబంధకములు కలుగజేసెను. ఈ నారయ ప్పారావుగారికి ఇద్దరు భార్యలు. ప్రథమభార్య యొక్క పెద్దకుం కమారావుగారి కుమారులు వేంకటనరసింహ అప్పారావుగారు, రెండవ భార్య యొక్క చిన్నవెంకయప్పారావుగారికి రామచంద్ర అప్పా రావుగారు నరసింహ అప్పారావుగారు అను కుమారు లిద్దరు. కాని నూజవీడులో నుండు సంస్థానపు పరివారము బాలునుండి చిన్నభార్య వారి బంధువు లగుటచే వా రందఱును చేరి పెద్దభార్య కుమారుని రాజ్యపరిపాలనమునకు ఆటంకములు కలుగజేయుచుండిరి. ఇట్లుండఁ గా తండ్రిగారు మదరాసులో 1789వ సంవత్సరమున కాలము చేసిరి. పెద్దభార్యగారు భర్తగారి ప్రతిమ చేయించి సహగమనము చేయఁ బ్రయత్నించఁగా గవర్నమెంటువారు ఆటంకపఱచిరి. రెండవ భార్యగారికిచ్చ భర్తగారు సంపాదించిన ధనము కోట్లకొలది యున్న దని ప్రతీతి కలిగియుండెను. ఈ ధనము కోటలో నుండు చిన్న శివా లయములోని లింగము క్రింద పాఁతిపెట్టి రని వాడుక కలదు. అప్పుడు ఇంగ్లీషు గవర్నమెంటు ఉద్యోగస్థులను "మాల్కమ్" గారిని నూజ వీడు పంపి కోటలోని యున్న ప్రదేశములను ఎంత శోధించి యానించిన త్రవ్వించియు దొరకకపోవుటచే దొరగారు నిరుత్సాహులై బందరు కేగిరి. 1792 - వ సం. లో చిన్నవెంకయప్పారావుగారు కాలముచేసిరి. రామచంద్ర అప్పారావుగారు ధర్మాత్రి యడవులలోనికి జని అప్పటి కమరవరాణి కుటుంబములోని దేవర వేంకటరామయ్యంగారు అను వీరుడు వీరికి తోడ్పడెను. ఇట్లు రామచంద్రప్పారావుగారు గొప్ప సేనలను కూర్చుకొని దేశమునకుఁ బది తండ్రిగారికలెనే రాజ్యపరి పాలనకు భంగము కలుగజేయుచుండఁగా అన్నగారు నూజవీడులో నివసించుటకు వెలుఁది బందరున కేగిరి. అప్పుడు గవర్నమెంటువారు పెద్ద సేనను బంపిరి. కాని రామచంద్రప్పారావుగారిని పట్టుకొనలే పోయిరి. ఇట్లుండఁగా బాహాటముగా గొప్ప సేనతో రామచంద్రప్పా రావుగారు నూజవీడుకోటమీఁద పడి అప్పటి యుద్యోగస్థులను జంపి కోటను స్వాధీనపఱచుకొనిరి. గవర్నమెంటువారు దీని "తిరుగుబాటుదారు" అనుపేరుతో ఒక ప్రకటనను గెజెట్టులో వ్రాసి ప్రకటించిరి. వీరికి పెద్ద సేనలు రామచంద్రప్పా రావుగారిమీఁదకు పంపిరి కాని వారు ధర్మాత్రి యడవులకు పారి పోయిరి. అప్పటినుండి వీరు తండ్రిగారు వ్రాసి యిచ్చిన మరణశాసన ము ప్రకారము రాజ్య మివ్వవలెనని చెప్పుమని గవర్నమెంటు వారిని కోరుచుండెను. ఇట్లుండఁగా 1792-93 సంవత్సరములో పెద్ద కఱవు వచ్చెను. నూజవీడు పరిపాలకుని పన్ను పై సరసగ్లో నుండి శిస్తు చెల్లించుట కనుకూలము గాకుండెను. భర్తృ మరణపు బెల్లవల శిస్తు బాకీ యుండెను. అందుమీఁద గవర్నమెంటువారు 1793-వ సంవత్సరములో నూజవీడును ప్రత్యేకముగ "శాశ్వత గుత్త" వారిని కట్టకముగా చేర్పాటు చేసిరి. రామచంద్ర అప్పారావుగారిని క్షమించి చిరి. ఎట్లయినను గవర్నమెంటు పరిపాలనలో నుండి పదమూడవ భాగ భూములను అనుభవించ ఇచ్చుచుండెను. ఇట్లు దయచేయుచుండఁగా వీరికి గవర్నమెంటువారు ఎప్పటికిని పెన్షను పొందునట్లునుండు మని అన్నగారిని ప్రోత్సాహపఱచి ఒక ఖరారునామా వ్రాసికొనిరి. కాని యీ ఖరారునామా ప్రకారము జరుగకపోయినను ఇట్లుపుడు భాగించబడదు ఈ సంస్థానమున కెన్నటికి భంగము కలుగు నని గవర్నమెంటు ఉద్యోగస్థు లగు "ప్రాముఖ్యులు", "కేమల్" అనువారు చెప్పిన చేసినందున మద్రాసు గవర్నమెంటువారు అంగీకరించి 1802-వ సంవత్సరమున ఈ భాగములను ప్రత్యేకముగా చేయుమని చేసి,అప్పటి గోదావరి డిస్ట్రిక్టులో నుండు నిడదవోలు, అందుకేట, బయ్యనపల్లి పరగణాల వేంకటనరసింహ అప్పారావుగారికిని, కృష్ణాడిస్ట్రిక్టులోని నూజివీడు, మర్లపల్లె, వుయ్యూరు వెండుగు పరగణాలు రామచంద్ర ప్పారావుగారికిని ఇచ్చిరి. ఈ భాగములు విస్తీర్ణమునందు సమానభాగ ములుగా నుండినప్పటికిని అప్పటికే రాబడియందు వారికి సమానమై యుండెను. ఇట్లు భాగములు స్థిరపడిన పిదప యుద్ధములను గవర్న మెంటువారు శాశ్వతశిస్తు పన్నులను ఇచ్చిరి. అది నేఁడు దేశమునకు తెలిసిన కలదు.

పెద్దకుమారు లగు వేంకటనరసింహ అప్పారావుగారు ఇదివారపు నీడు రాజధానిగా చేసికొని అప్పటి నివసించి పాలించుచుం డిరి. వీరు ధర్మశీలురు మరియు పండితులను ఆదరించుట ధర్మ మునందు ఆదరాభిమానములు గలవారని ప్రఖ్యాతి గాంచిరి. వీరిచే ధర్మఅప్పారావు గారని పిలువబడుచుండెదరు. పై రాగులు కూడ వీరి పన్నులు నిర్ణయించి కొన్నటి నిప్పటికిని పొందుచుండెదరు. ఇంక వీరి యొద్దయందు రెమ్మ లగు నరసింహఅప్పారావుగారికి సమయమైన చెప్పుకొనుచున్నారు. భాగ ములు పంచు కాలమునందు వీరు చిన్నవారగుటచేత వీరి సంగతి ఎక్కు వగు తెలియదలేదు. యుక్తవయస్సు వచ్చినపిదప పరిపాలనలను భాగము లగుటకై నరసింహులు నిరాకరించిరి. అందుమీఁద ఇంగ్లీషు కోర్టులలో వ్యాజ్యములు వేసిరి. జిల్లాకోర్టు హైకోర్టులలో అపజయము